ముందు మాట్లాడిన వాళ్లు ఓడిపోతారు

ఇద్రీస్ షా

ముందు మాట్లాడిన వాళ్లు ఓడిపోతారు





కొత్తగా పెళ్లయిన వధూవరులు
తమ కొత్త ఇంటిలోకి వెళ్లారు.

వాళ్లంత సంతోషకరమైన జంట

మరొకటి లేదు.

పెళ్లిలో వచ్చిన బహుమతులు
విప్పి చూసిన తరవాత...



వాళ్ల మధ్య గొడవ
మొదలయ్యింది.

“చల్ల గాలి వస్తోంది, తలుపు వెయ్యి," అన్నాడు భర్త.

“నేను నీ సేవకురాలిని కాదు, నువ్వే వేసుకో," అంది భార్య.

“అయితే ఒక పందెం," భర్త అన్నాడు,
“మాట్లాడకుండా ఉన్నవాళ్లు గెలిచినట్లు.
ముందు మాట్లాడినవాళ్లు తలుపు వెయ్యాలి."
భార్య తల ఊపి అంగీకారం తెలిపింది.
గదంతా చల్లగాలి అలుముకుంటోంది.

రాత్రి మెల్లగా
గడుస్తోంది.

ఇద్దరూ బొమ్మల్లా

కూర్చున్నారు.

తలుపు తెరిచి ఉండటం చూసి

కొంతమంది దొంగలు లోపలికి వచ్చారు.

ఇంటిలోని వస్తువులన్నింటినీ చూశారు...

ఆ భార్యా, భర్తలని కూడా.

అవి విగ్రహాలేమో

అనుకున్నారు.

భార్య వంటిమీద ఉన్న
నగలతో సహా వాళ్లు సామాను
మొత్తం దొంగిలించారు.

అయినా వాళ్లిద్దరూ ఒక్క
మాట కూడా మాట్లాడలేదు.

కొంతసేపటికి, తలుపు తెరిచి ఉండటం
చూసి కాపలాదారు లోపలికి వచ్చాడు.

“తలుపు వేసుకోండి!" పహరా తిరిగే వ్యక్తి చెప్పాడు.

కానీ, వాళ్లిద్దరిలో ఏమాత్రం కదలిక లేదు.

జవాబు రాకపోయేసరికి కావలికారులు ఆ దంపతులను తీసుకెళ్లి జైల్లో వేశారు.

చౌకీదారుల మాట విననందుకు ఆ మరునాడు వాళ్లని న్యాయాధిపతి ముందు ప్రవేశపెట్టారు.



“మీరు మాట్లాడకపోతే కోర్టు ధిక్కారం కింద పరిగణించాల్సి ఉంటుంది," న్యాయాధిపతి చెప్పాడు.

అయినా వాళ్లు మాట్లాడకపోవటంతో,
“వీళ్లని కొరడా దెబ్బలతో శిక్షించండి," అని ఆదేశించాడు.

అప్పుడు ఆమె
ఒక్కసారిగా
అరిచింది.

“దయచేసి నా భర్తని కొట్టొద్దు!"

దాంతో, "నువ్వు ఓడిపోయావు!"
అంటూ భర్త అరిచాడు.

“ఇప్పుడు తలుపు నువ్వే
వెయ్యాలి!"

ఆ దంపతులు
అప్పటి నుంచి
సంతోషంగా జీవించారని
వేరే చెప్పనవసరం
లేదనుకుంటాను.

అయిపోయింది